# ఆత్మసంభంధమైన కట్టడపురాయి నెం : 130

# మన వాగ్దానము:
# దైవిక పునరుద్ధరణ

## Our Promise: The Devine Restoration

యోవేలు 1:1-4 మరియు 2:23-27లో, దేవుని యొక్క సంఘము నాశనమును గూర్చి మరియు అన్నిటి యొక్క పునరుద్ధరణ వ్యవధులను గూర్చి మనము చదువుతాము. " మరియు ఈ సమయము ఇప్పుడు వచ్చి యున్నది (అ. కా. 3:19-21 ).

ప్రతి విశ్వాసి ఒక చెట్టుగా పోల్చబడ్డాడు (కీర్తన 1 అ.). అయితే ముందుగా నిర్ణయించబడిన సంఘము ఒక దేవుని ఫలవృక్షముగా హాజరుపర్చబడింది. అది దేవుని యొక్క తొమ్మిది ఆత్మ యొక్క ఫలములను ఫలించవలసియున్నది (గలతీ 5:21). ఈ ఫలవృక్షము పెంతికొస్తునొద్ద తొమ్మిది ఆత్మ యొక్క వరములతో, తొమ్మిదంతల ఆత్మ ఫలముతో సంపూర్ణముగా అమర్చబడినది (1 కొరింధీ 12:4-11).

అ. కా. 2:42-7లో మనము చదువుతాము, "రక్షణ పొందుచున్న వారిని దేవుడు "అను దినము సంఘముతో చేర్చుచుండెను". ఇది ఎంతకాలము కొనసాగి యున్నదో మనకు తెలియదు. కాని ఒక రోజున హవ్వ శోధించబడి, సాతాను చేత మోసగించబడింది. కాబట్టి సంఘము క్రీస్తు విరోధి యొక్క ఆత్మ ప్రవేశము ద్వారా కాలుష్యమై పోయినది. "క్రీస్తు విరోధి ఆత్మ వచ్చునని మీరు వినిన సంగతి ఇదే, యిది వరకే అది లోకములో ఉన్నది". (1 యోహాను 4:3)

యేసు తన వధువును గూర్చి ఆ మొదటి యుగములో చెప్పయున్నాడు. "అయినను మొదట నీ కుండిన ప్రేమను నీవు వదిలితివని నేను నీమీద తప్పు ఒకటి మోపవలసియున్నది. నీవు ఏ స్థితితో నుండి పడితివో, అది జ్ఞాపకము చేసికొని మారుమనస్సు పొందుము" ప్రకటన 2:4-5). (1)

కాబట్టి ఇది వరకే, మొదటి సంఘకాలము లోనే క్రీస్తు తరువాత 53 నుండి 170 సం. వరకు, క్రీస్తు విరోధి యొక్క ఆత్మ ప్రారంభమైనది. దేవుని యొక్క

సంఘములో నాశనమును జరిగించు మార్గములో విడుత యొక్క బిన్నమైన రూపములలో అది హాజరైనది. కాబట్టి, ఆది సంఘకాలములో ఆ వెనుక ( పెంతికొస్తు తరువాత, ఒక చాలా స్వల్ప కాలము), అబద్ధపు ద్రాక్షా పల్లి లోనికి ప్రవేశించి, నిజమైన ద్రాక్షావల్లితో ఎలల్లుకొనబడినప్పుడు, ఈ నికొలాయితులు క్రియలను మనము కనుగొనగలము. ఆ ఆత్మ, దేవుని చేత నాశనము చేయబడు వరకు, నిజమైన ద్రాక్షావల్లితో పోరాడబోవుచున్నట్లు మనము కనుగొంటాము.

ఈ నికొలాయితుల క్రియలు అనగా ఏమిటి? ఈ మాట గ్రీకు మాటల నుండి వస్తుంది. నికావో అనగా భావము జయించుట, మరియు లావోస్, దాని భావము సంఘము, తేటయైన నిజముగా, ఆ అది సంఘములో ఎవరో సంఘమును జయించు చుండెను. సంఘము జయించబడి యున్నట్లైతే, అప్పుడు దానిని చేయుచున్నది. తప్పక ఏదో "అధికారమై" యుండాలి.

ఆ సంఘములో సంభవించుచున్న దేనిని దేవుడు అసహ్యించు కొన్నాడు? అలాగైతే ఏమి జరుగుచుండెను, మరియు అదే ఈ రోజున జరుగుచున్నది. ఖచ్చితముగా నికొలాయితులు అనుమాటకు భావము అదియే. ఎలాగో దేవుని వాక్యమునకు భిన్నముగా, ప్రజలు వేరొక అధికారమునకు లోపరచబడియున్నారు. (2)

ఇప్పుడు ఎందుకు అది అంత నాశనకరమైన కార్యము? అది నాశనకరమైనది. ఏలయనగా దేవుడు తన యొక్క సంఘమును ఎన్నడూ, రాజకీయపు మనస్సుతో నడిచే ఎన్నుకొనబడిన నాయకత్వము చేతులలో ఎన్నడూ యుంచలేదు. ఆయన తన సంఘమును దేవుడు నిర్దేశించిన, ఆత్మతో నింపబడిన, వాక్యముతో జీవించుచున్నవారు, ప్రజలకు వాక్యమును మేపుచున్న వారి సంరక్షణలో యుంచిచున్నాడు. ఒక పరిశు ద్ధమైన యాజకత్వము ద్వారా జనసమూహములు నడిపించబడుటకు, ఆయన ప్రజలను వర్గములుగా విభజించలేదు. నాయకత్వము తప్పక పరిశుద్ధముగా యుండాలి, అది నిజమే, అయితే అప్పుడు తప్పక మొత్తము సంఘము కూడా పరిశు ద్ధముగా యుండాలి. ఇంకా, దేవునికి మరియు ప్రజలకు మధ్యలో యాజకులు లేక సేవకులు మధ్యవర్తిత్వము చేస్తారని, అక్కడ వాక్యములో లేదు. అలాగునే వారు

ప్రభువు యొక్క ఆరాధనలో, వారు వేరువేరుగా వేరుచేయబడి యుంటారని కూడా వాక్యములో లేదు. అందరూ ఏకముగా ఆయనను ప్రేమించాలని మరియు సేవించాలని దేవుడు కోరుచున్నాడు. నికొలాయితీకరణ ఆ ఆజ్ఞలను పాడుచేసి, ప్రజలనుండి సేవకులను వేరుచేసి, వారిని సేవకులకు బదులుగా, ప్రజలపై ప్రభువులుగా చేయుచున్నది.

ఆరీతిగా, మొదటి యుగములో ఒక క్రియగా ప్రారంభించబడిన ఆ కార్యము, అలాగుననే ఈ రోజున ఒక అక్షరాను సారమైన సిద్ధాంతమైనది. బిషప్పులు ఇంకనూ వారు కోరినట్లుగా ప్రజలను నియంత్రణచేయుచూ, వారికి అధికారమున్నదని చెప్పుకొనుచు, వారు కోరినట్లుగా ప్రజలతో వ్యవరించుచూ, పరిచర్యలో వారి కిష్టమైన చోట వారిని నియమించుచున్నారు. ఇది పరిశుద్ధాత్మ యొక్క నాయకత్వమును నిరాకరించుచున్నది. (3)

మీరు దగ్గరగా గమనించినట్లైతే, యోవేలు 1:1-4 లోని నాలుగు పురుగులు, వివిధమైన రూపములలో యున్న, అదే పురుగైయున్నది. మొదటిది గొంగళి పురుగు, తరువాతది మిడత, తరువాత పసరపురుగు, తరువాత చీడపురుగు. ఇది ఒకే పురుగు, భిన్నమైన రూపములో క్రిందికి వచ్చుచున్నదని మనకు ఎప్పబడింది. (4)

మొదటగా వచ్చినది, (1) గొంగళి పురుగు ( అది ఎఫెసీ సంఘ కాలమును సూచిస్తుంది. 55-170) ఈ రోమా పురుగులు ఫలమును తినివేసినది - ఆత్మయొక్క ఫలము, అదే దైవిక ప్రేమ, సంతోషము, సమాధానము....... (గలతీ 5:22).

బైబిలు దానిని ముందుగా చెప్పుట లేదా. అక్రమము విస్తరించుటచేత అనేకుల ప్రేమ చల్లారును (మత్తయి 24:12, ప్రకటన 2:4) మరియు, వారు నశించి పోవు చున్నారు. కారణమేమనగా వారు సత్యమును ప్రేమించుటకు నిరాకరించుటయే (2 థెస్స 2:10) (2) మిడత (అది స్ముర్న సంఘకాలమును సూచిస్తుంది 170 - 312)

అదే వాక్య-వ్యతిరేకపు ఆత్మతో వచ్చి ఆకులను తినివేసింది దైవిక - సహవాసము. ఆకులు చల్లదనము కొరకు, ఎండలో నీడ కొరకు యున్నవి.

ప్రత్యక్షత కొరతగా నుండు కారణము వలన మనము ఎన్నో భిన్నమైన వర్గములను మనము కలిగియున్నాము, మరియు ఎంతో వెక్కిరింతగా యున్నది.

చూడండి, వారికి ఉపదేశకులకు ప్రత్యక్షత కొరతగా యున్నది! (హోషేయ 4:6). (5)

మనమందరము ఎదుగుచున్న ప్రత్యక్షతను కలిగియున్నాము నీ విశ్వాసము ఎరుగుచున్నది. కారణమేమనగా దేవుని యొక్క వాక్యము వధువు యొక్క ఎదుగుచున్న శరీరమై యున్నది. (ఎఫెసీ 2:20-22, 2 పేతురు 3:18, అ. కా. 6:7). (3) పసరపురుగు (పెర్గము సంఘకాలమును అది సూచిస్తుంది, 312-606). పచ్చి బెరడును తినివేసింది. సంఘము యొక్క ముసుగు, బైబిలు సిద్ధాంతములు తిని వేయబడియున్నవి మరియు బైబిలులో లేని సిద్ధాంతములు, ఆచారములు, పారంపర్యాచారాలు మరియు భక్తి పూర్వక కర్మకాండలు పరిచయము చేయబడినవి - ప్రకటన 22:18-19 లో యేసు చెప్పినప్పటికి.

“ఎవరైనను వీటితో మరి ఏదైనను కలిపిన యెడల, ఈ గ్రంథములో వ్రాయబడిన తెగుళ్ళు దేవుడు వానికి కలుగజేయును; ఎవడైనను ఈ ప్రవచన గ్రంథమందున్న వాక్యములలో ఏదైనను తీసివేసిన యెడల, దేవుడు ఈ గ్రంథములో వ్రాయబడిన జీవ వృక్షములోను పరిశు ద్ధ పట్టణములోను వానికి పాలులేకుండా చేయును”.

“అది కనీసము ఒక చిన్న మాటను కలుపుట లేక తీసివేయుటయై యున్నది. అది ఏదెను తోటలో సాతాను యొక్క అసలైన ఎత్తుగడయై యున్నది. దేవుడు ఏమి చెప్పాడో దానికి వాడు ఒక చిన్న మాటను కలిపాడు. అదే దానిని చేసింది. అది మరణమును, నాశనమును తెచ్చింది. మరియు ఎఫెస్సులో అది అదేయైయున్నది. కేవలము ఒక చిన్న మాటను కలుపుట, కేవలము ఒక చిన్న మాటను తీసివేయుట, ఆ విరోధమైన వాక్యము, క్రీస్తు విరోధి ఆత్మ వృద్ధి చెందుట ఆరంబమయ్యెను. (2)

(4) గొంగళి పురుగు (606 నుండి 1520 వరకు సంఘయుగమును సూచిస్తుంది)

అది వేరులను పట్టుకొన్నది జీవము గుజ్జును పట్టుకొన్నది జీవము యొక్క సారము పరిశుద్ధాత్ముడు బలత్కారముగా బయటకు నెట్టబడి, మానవ ఆత్మ లోనికి వచ్చింది. సంఘశాఖలు దేవునివి కావు. అవి ఎన్నడూ దేవునివి యైయుండలేదు

మరియు ఎన్నడూ దేవునివి కావు. అది తప్పుడు ఆత్మయై యుండి, దేవుని యొక్క ప్రజలను ఆచారాధి పత్యముగా, మరియు సంఘముగా వేరు చేయుచున్నది. మరియు అది, అందుచేత అది ఒక తప్పుడు ఆత్మమై ప్రజలను, ప్రజలనుండి వేరు చేయుచున్నది. సంస్థ మరియు సంఘశాఖలు చేసేది అదియే. సంస్థగా చేయుట ద్వారా, వారు దేవుని యొక్క వాక్యము నుండి తమ్మును తాము వేరు చేసుకొని, తమ్మును తాము ఆత్మ సంభంధమైన వ్యభిచారము లోనికి తెచ్చుకొన్నారు. (3)

ఆయన వెళ్ళిపోయినపుడు యేసు అన్నాడు. ఆయన తన ఆత్మను పంపుతానన్నాడు. దానిని లోకము పొందనేరదు. అది సత్యము. ప్రపంచము, లేక ప్రపంచ క్రమములు ఆయనను ఎ పొందనేరవు, అదే సంస్థ అనగా – అది ప్రపంచ క్రమమై యున్నది. ప్రపంచక్రమములో నిండైన పరిశుద్ధాత్మతో యున్న ఒక సంఘమును నాకు చూపండి. నేను దానిని గోరుచున్నాను.

నీవు అలాటి సంఘమును నాకు చూపగలిగినట్లైతే, నీవు వాక్యములో తప్పును కనుగొను చున్నావు. లేదండి, ఈ వర్తమానికులలో ఒకరు సంస్థగా చేయబడలేదు. వారు బయటకు నెట్టివేయబడుటగాని, లేక ఆ సంస్థ యొక్క పాపమును బట్టి ఒప్పించబడి బయటకు వారు వెళ్ళిపోవుట జరిగింది. పరిశుద్ధాత్ముడు ఏవిధముగా సంస్థలో యుండుట సాధ్యమవుతుంది. సంస్థ ఆత్మ యొక్క స్థానమును తీసుకొంటున్నప్పుడు మరియు సంఘశాఖలు వాక్యము యొక్క స్థానము తీసుకొన్నప్పుడు? గుర్తుంచుకోండి, "సంస్థ", అనగా "మరణము", "అది మరే యితర మార్గములో యుండలేదు. లోకము దానిని స్వాధీనపర్చుకొన్నప్పుడు, ఆత్మవెళ్ళిపోతుంది. (6)

వారు తమ సొంత ఆలోచనల ద్వారా ఉద్ధేశ్యముల ద్వారా నిలిచియుంటారు. దాని ద్వారా దేవుని వాక్యమును ప్రక్కకు పెడతారు (మార్కు 7:7-9). అయితే దైవిక పునరుద్ధరణను గూర్చి దేవుడు మనకు వాగ్దానమిచ్చాడు.

"మిడుతలు, గొంగళి పురుగులు, పసర పురుగులు మరియు చీడపురుగులు తిని వేసిన సంవత్సరముల పంటను మీకు మరల ఇత్తును". (యోవేలు 2:25-27). నలుగురు మరణపు వర్తమానికులు చెట్టును చంపియున్నారు, నలుగురు జీవపు వర్తమానికులు చెట్టును పునరుద్ధరిస్తారు.

(1) మొదటి ఏమిటి ? మార్టిన్ లూథర్, విశ్వాసము ద్వారా నీతిమంతులుగా తీర్చబడుట. అబ్రహాము దేవునిని నమ్మాడు. చూడండి, అది మనము చేసింది కాదుబీ అది క్రీస్తుచేసింది. అది నేను చేయబోవుచున్నది కాదు, అది ఇది వరకే ఆయన, చేసినది. నేను మంచివాడను కాదు అని నాకు తెలుసు, ఎన్నడూ యై యుండలేదు, ఎన్నడూ ఉండబోను. కాని అప్పుడు దేవుని యొక్క సన్నిధిలో నేను సంపూర్ణముగా పరిపూర్ణుడను, కారణము అది నేను కాదు, "ఆయన క్రీస్తును చూస్తున్నాడు. నేను క్రీస్తులో యున్నాను. మరియు నా పేరు ప్రపంచ పునాధి నొద్ద ఆయనతో ఐక్యమైయున్నది. ఆర్రాడు పైకి లాగివేయబడుట కొరకు, నేను కేవలము కనిపెట్టుచున్నాను. ఈ ధన్యమైన దినములలో ఒక దినమున మనము ఆయనను మధ్యాకాశములో కలుసుకొనుటకు వెళ్ళిపోతాము. (7) నీతీకరణము గుజ్జును వెనుకకు తెచ్చింది.

(2) రెండవది ఏమిటి ? జాన్ వెస్లీ, శుద్ధీకరణము ద్వారా. శుద్ధీకరణము బెరడును వెనుకకు తెచ్చింది. పరిశుద్ధత సిద్ధాంతము, (8) (3) మూడవది ఏమిటి? పెంతికొస్తు వరముల పునరుద్ధరణతో, పరిశుద్ధాత్మ, పరిశుద్ధాత్మ యొక్క బాప్తిస్మము,

పెంతికొస్తు ఉద్యమము వచ్చింది, నిజమైన పరిశుద్ధాత్మ తిరిగి క్రుమ్మరించ బడింది. (దాని ప్రారంభము 1906 లో లాస్ ఎంజలస్ ).

పరిశుద్ధాత్మతో బాప్తిస్మము సంభవించింది, మరియు నిజమైన ఆత్మ సంభంధమైన వరములు పునరుద్ధరించబడినవి. ఏది ఆకులను వెనుకకు తెచ్చింది ? పెంతికొస్తు. అది ఏమిటి ? పెంతికొస్తులు, ఆకులు, చేతులతో చప్పట్లు కొట్టుట, సంతోషము, ఆనందించుట, పెంతికొస్తు (8)

మీరు చూడండి, ఈ యుగములలో ప్రతి ఒక్కటి, పరిశుద్ధాత్మలోనికి ఒక మునకను తీసుకొన్నవి. నీతికరణము పరిశుద్ధాత్మ యొక్క కార్యముబీ శుద్ధీకరణము పరిశుద్ధాత్మ యొక్క కార్యముబీ కాని పరిశుద్ధాత్మ యొక్క బాప్తిస్మము.

ఆ కారణమును బట్టియే అది ఒక ప్రవచనాత్మకమైన ప్రవక్త వచ్చుటను తీసుకొన్నది. ఆయుగమునకు వర్తమానికుడు లేదు, ఏలయనగా పరిశుద్ధాత్ముడే స్వయముగా ఆయన యొక్క సంపూర్ణతలో బాప్తిసముగా వచ్చాడు. కాని ఆ యుగము

యొక్క అంతములో, అది ఎల్లప్పుడు ఇతరులను అంతము చేసినట్లుగా, అక్కడ మనము అప్పుడు కనుగొనునది. ఏమనగా, వర్తమానికుడు పంపబడ్డాడు; మరియు ఈ అనుమానములన్నీ, మరియు ఈ సంగతులన్నీ, ఆరీతిగా వాటి వాటి స్థలములో ఉంచబడాలి. అప్పుడు సంఘమునకు ఎత్తబడుట వస్తుంది. (9)

యుగములన్నిటి గుండా క్రిందకు, వారు పరిశుద్ధాత్మను పొందియున్నారు. కాని ఇప్పుడు వారు కలిగి యున్న మోతాదులో కాదు, కారణము అది మొదటి పునరుద్ధరణయై యున్నది. మన దీప స్థంభమును తీసుకొనుచుండగా, ఆల్ఫా మరియు ఒమెగా, వారు ఎలా మొదటి దీపమును వెలిగించియున్నారో, అది ఉన్నతముగా ఇంకా ఉన్నతముగా వెళ్ళింది. తరువాత మసకగా, ఇంకా మనకగా మారింది. అప్పుడు మరలా వెనుకకు తిరిగి వచ్చింది, మొదటిది మరియు చివరిది అలాగున. అయితే సంఘకాలములో, వర్తమానము సంఘములో కుమ్మరించబడింది. కాని ఈ గుడారము పరిశుద్ధాత్మ యొక్క గుడారము కాదు. అలాటిది అక్కడలేదు. సంఘములోనికి వచ్చు వ్యక్తులు పరిశుద్ధాత్మ గుడారములై యున్నారు. వారు పరిశుద్ధాత్మను కలిగియున్న గుదారములై యున్నారు. (ఎఫెసీ 2:19). కాని సంఘముకాదు, ఆ గుంపులోని శరీరము. (10)

(4) నాల్గవదేమిటి ? వాక్యము. ఏమిటి ? వాక్యము,

నాల్గవది. స్వయముగా వాక్యమై యున్నది. వాక్యము శరీరముగా మారినది, పునరుత్థానము యొక్క ఫలముల ఋజువు, క్రీస్తు చివరగా, నీతికరణము నాటబడిన తరువాత ఎ శుద్ధీకరణము నాటబడిన తరువాత, పరిశుద్ధాత్మ యొక్క బాప్తిస్మము. సంస్థలు బయటకు చనిపోయినవి. మరియు క్రీస్తు మరలా, ఆ పిరమిడ్ యొక్క కప్పువలె, స్వయముగా కేంద్రముగా మారినాడు. మొదటి వరుస, నీతికరణము, శు ద్ధీకరణము, పరిశుద్ధాత్మ యొక్క బాప్తిస్మము, తరువాత వచ్చునది కప్పు, (8)

అది ఏమిటి ? మొదటి దినమునకు తిరిగి పునరుద్ధరించుట, మొదటిగా – "అతడు పిల్లల హృదయములను తండ్రుల తట్టు త్రిప్పును". (మలాకీ 4:5-6) – తిరిగి. నిజమైన పెంతికొస్తుకు ఒక పునరుద్ధరణ, ఉద్రేకములు కాదు....అది సాయంకాలపు వెలుగును ప్రత్యక్షపర్చుతుంది. ఉదయపు వెలుగు నిచ్చిన అదే

సూర్యుడు. అది ఈ దినమునకు వాగ్దానము చేయబడింది.

ఆమెన్, ఆమెన్! స్నేహితులారా, మనము ఎక్కడ యున్నాము? మార్గములో నుండి తిన్నగా వెళ్ళిపోవుటకు కనిపెట్టుచున్నాము (2 థెస్స 2:7-8). ఆ ప్రకారము ప్రకటన 11 యూదులకు తెలియపర్చబడుతుంది. అది సత్యము. ఎత్తబడుట వచ్చుచున్నది. (11)

దేవుడు తన వధువును ఐక్యపర్చుకొనుచున్నాడు. ఆమె తూర్పు నుండి పడమర నుండి, ఉత్తరము నుండి దక్షిణము నుండి ఏకముగా వచ్చుచున్నది. అక్కడ ఒక ఐక్యము చేయు కాలము యున్నది, మరియు అది ఇప్పుడే. ఆమె ఎందుకొరకు ఐక్యమగుచున్నది? ఎత్తబడుటకు, ఆమెన్! దేవుడు ఆమెను సిద్ధము చేయుచున్నాడు. అవునండి. ఐక్యమగుచున్నది.

ఆమె దేనితో ఐక్యమగుచున్నది? వాక్యముతో! "ఏలయనగా భూమ్యాకాశములు గతించును కాని నామాట లెన్నడూ గతించవు". (మత్తయి 24:35). ఏ సంఘుశాఖ మరియు ఎవరు ఏమిచెప్పినా లెక్క కాదు, ఆమె "యెహోవా ఈలాగు సెలవిచుచున్నాడుతో" ఐక్యమగుచున్నది. ఆమె తన్నుతాను ఐక్యపర్చుకొనుచున్నది. ఆమె సిద్ధమగుచున్నది. ఎందుకు ? ఆమె వధువైయున్నది. అది సత్యము, మరియు ఆమె పెండ్లి కుమారునితో తన్నుతాను ఐక్యపర్చుకొనుచున్నది. చూడండి, పెండ్లికుమారుడు వాక్యమై యున్నాడు. (12)

యోవేలు 2:28లో, ఈ చివరి దినములలో, ప్రజల మీద కడవరి వర్షమును క్రుమ్మరిస్తానని ఆయన వాగ్దానము చేసియున్నాడు. ఆయన తన్నుతాను (13) సంఘములో కుమ్మరించుకొన్నాడు. ఆయనలో ఒక భాగము మాత్రమే కాదు. లూథర్ కాలములో అది బయలుపర్చబడినంతమట్టుకు కాదు, వెస్లీ మరియు పెంతికొస్తు ఉద్యమములలో వలెకాదు, కాని ఆయనే స్వయముగా పరిపూర్ణతలో క్రుమ్మరించు కొనుట, తె॥తే" దారుడు.

ఈ లవొదొకియ యుగము 20వ శతాబ్దపు ఆరంభములో ప్రారంభమైనది. అది పెంతికొస్తు నియున్నట్లుగా, ఈ యుగము లోని నిజ సంఘము వధువుగా వుండుటకు తిరిగివస్తుంది, తప్పక అక్కడ నడిపించే శక్తి తిరిగి వచ్చుట, ఆవశ్యకమై

యున్నదని మనకు తెలుసు. విశ్వాసులు వారి యొక్క ఆత్మలలో దానిని గ్రహించిన వారై, మొదటి శతాబ్ధములో యుండినట్లుగా, క్రొత్త క్రుమ్మరింపుకొరకు మొర్రపెట్టుట ప్రారంభించారు.

అనేకులు భాషలతో మాట్లుడుచూ ఆత్మ యొక్క వరమును ప్రత్యక్షపర్చుచుండగా, అదే జవాబుగా వచ్చుట కనపడింది. అది అప్పుడు నిజానికి దీర్ఘకాలముగా కనిపెట్టిన పునరుద్ధరణ యైయున్నదని నమ్మబడింది. అది కాదు, ఏలయనగా, కడవరి వర్షము వసంత కాలములో యైయున్నది, అదే ఉపదేశపు వర్షమైయున్నది. కడవరి వర్షము, అప్పుడు, పంటకాలపు వర్షమైయున్నది. ఉపదేశపు వర్షయు రాకుండా, ఇది ఎలా ఇది నిజమైనదిగా యుంటుంది? ప్రవక్తయైన – వర్తమానికుడు, పంపబడి, ప్రజలకు భోదించి, పిల్లల హృదయములను పెంతెకొస్తు తండ్రుల వైపుత్రిప్పుట, ఇంకనూ వచ్చియుండలేదు. ప్రకారము పరణ మరియు, ఎత్తుబడుటకు, చివరగా జీవింప చేయబడుట, అని తలంచినది ఇంకనూ రాలేదు. మేము మీకు ఎత్తిచూపుచున్నట్లుగా, అది ఒక అవినీతిపరుల మిశ్రమము, ఆత్మ సంభంధమైన దీవెనలో పాలు పొందుచూ మరియు పరిశుద్ధాత్మను ప్రత్యక్ష పర్చుచున్నది. దయ్యముల నియంత్రణ క్రింద అలాగైతే, అది నిజమైనది కాదని ఋజువు చేయుటకు ఈ ప్రజలు (కనీసము రెండవ తరము ప్రత్యక్షము కాకమునుకు) వారు సంస్థగా మారారు మరియు వారి యొక్క లేఖనాకు సారముకాని సిద్ధాంతములను వ్రాశారు, మరియు వారి ముందుయున్న ఇతర గుంపులు చేసినట్లుగా, వారి యొక్క సొంత కంచెలను నిర్మించుకొన్నారు.

అది, "యెహోవా ఈలాగు శెలవిచ్చుచున్నాడు". యైయున్నది, ఏలయనగా అదే యోవేలు 2:23–26లో చెప్పాడు,

"సీయోను జనులారా, ఉత్సహించి మీ దేవుడైన యెహోవాయందు
సంతోషించుడి; తన నీతిని బట్టి ఆయన తొలకరి వర్షమును
మీకనుగ్రహించును, వాన కురిపించి పూర్వమందు వలె
తొలకరి వర్షమును కడవరి వర్షమును మీకనుగ్రహించును.
కొట్లు ధాన్యముతో నిండును, కొత్త ద్రాక్షారసమును

క్రొత్త తైలమును గానుగలకు పైగా పొర్లి పారును.
మీరు కడుపార తిని తృప్తిపొంది మీ కొరకు వింత కార్యములను
జరిగించిన మీ దేవుడైన యెహోవా నామమును
స్తుతించునట్లు నేను పంపిన మిడుతలును గొంగళిపురుగులను
పసర పురుగులను చీడపురుగులును అను నా మహాసైన్యము
తినివేసిన సంవత్సరముల పంటను మీకు మరల ఇత్తును.
నాజనులు ఇక నెన్నటికిని సిగ్గునొందరు".

ఇప్పుడు దేవుడు దానిని, "పునరుద్ధరించ", బోవుచున్నాడని అది చెపుతుంది. లూథరన్ యుగము పునరుద్ధరించ లేదు. వెస్ల యుగము పునరుద్ధరించలేదు. పెంతికొస్తు యుగము పునరుద్ధరించలేదు. అయితే దేవుడు పునరుద్ధరించ వలసియున్నది, ఏలయనగా 'ఆయన మాటను కాదనలేడు. ఇది సంఘము యొక్క పునరుత్థానము కాదు, ఇది, "పునరుద్ధరణయై యున్నది. దేవుడు తిన్నగా సంఘమును తిరిగి పెంతికొస్తు ఆరంభము నొద్దకు తీసుకొని వెళతాడు. ఇపుడు గమనించండి, 25వ వచనములో, ఎందుకు మనకు పునరుద్ధరణ అవసరమో చెపుతుంది. గొంగళి పురుగు, మిడత, చీడపురుగు, పసరపురుగు సమస్తమును తినివేసినవి. చిన్నవేరు దంటు తప్ప ఈ పురుగులన్నియూ వివిధమైన దశలలో యున్న, ఒకే పురుగని మనకు చెప్పబడియున్నది. అది సత్యము. అవి సంస్థ ద్వారా. సంఘశాఖ ద్వారా, యుగములన్నిటి గుండా తప్పుడు సిద్ధాంతముల ద్వారా, అది క్రీస్తు విరోధి ఆత్మయైయున్నది. మరియు ఆదీనమైన చిన్న వేరు మరియు దంటు పునరుద్ధరించ బడవలసియున్నది. దేవుడు ఒక క్రొత్త సంఘమును నాటబోవుట లేదు. కాని అసలైన విత్తనమునకు తిరిగి అసలైన నాటుటను తేబోవుచున్నాడు. 2వ వచనములో చెప్పబడినట్లుగా, ఆయన దానిని చేయబోవు చున్నాడు, "తొలకరి" వర్షము ఉపదేశము ద్వారా, తరువాత వచ్చునది పంట వర్షము లేక ఎత్తబడు విశ్వాసము. (1)

అవును, దేవుడు తన పూర్తి వాక్యమును పునరుద్ధరించియున్నాడు, మరియు దేవుని వాక్యము శక్తి లేనిది కాదని మనకు తెలుసు (లూకా 1:37) వాక్యము యొక్క పునరుద్ధరణతో పాటు, శక్తి యొక్క పునరుద్ధరణ వస్తుంది. (14)

అస్తమయ కాలమున వెలుగు కలుగును (జకర్యా 14:7). యేసుక్రీస్తు నిన్న, నేడు, నిరంతరము ఏకరీతిగా యున్నాడు. వధువు వృక్షము పెంతికొస్తు దినమున పైకి వచ్చింది. అక్కడ ఒక చెట్టును దావీదు చూశాడు. నీటి కాలువ యోరను నాటబడినది: ఒకే చెట్టు (కీర్తన 10అ.). పరిశుద్ధాత్మ. ఈ నీళ్ళు అన్నియూ దానిలోనికి ప్రవహించు చున్నవి. వరములు, ఆత్మసంభంధమైన వరములు, దానిలోనికి ప్రవహించు చున్నవి. దాని ఆకులు ఎండిపోవు. అది దాని ఫలమును తెస్తుంది. అది నిజమేనా? గుర్తుంచుకోండి, దాని ఎబుతువులలో అది ఫలమును తెస్తుంది. పరిపూర్ణమైన చెట్టు, క్రీస్తు, వచ్చాడు. ఆయన వచ్చినపుడు ఏమి సంభవించింది? వారు ఆయనను క్రిందకు నరికి, రోమా చెట్టు మీద ఆయనను వ్రేలాడ దీశారు. కాని అది తిరిగి లేచింది. అది సత్యము. ఈ రోజు ఆయన ఇక్కడ యున్నాడు. (15)

ఆయనే పెండ్లికుమారుడైన వృక్షము, అప్పుడు పెండ్లికుమారుడైన వృక్షము, స్త్రీ లేకుండా ఫలమును ఫలించలేదు, కాబట్టి ఆయన తప్పక పెండ్లికుమార్తె వృక్షమును కలిగి యుండవలెను. ఆమె తప్పక అదే పదార్ధముతో జన్మించవలెను. వృక్షములో వాక్యము శరీరమైనది. అది స్త్రీ వృక్షములోని అదే జీవమైయున్నది. పెండ్లి కుమారుడు పెండ్లి కుమార్తెలో యున్నట్లుగా. (8)

| లూధర్<br>1483-1546 | వెస్లీ<br>1703 - 1791 | పెంతికొస్తు<br>1901 | ఐక్యమయ్యే కాలము<br>సంపూర్ణ పునరుద్ధరణ కాలము |
|---|---|---|---|
| లూధర్ యొక్క 95 ప్రస్తావనలు (31.10.1517)<br>ఫిలిఫ్ మెలంచ్‌తన్ (1497 - 1560)<br>హోల్‌డ్రెక్ జ్వింగ్లీ (1484 - 1531)<br>జొహనాస్ కాల్విన్ (1509 - 1564)<br>మరియు ఇతర సంస్కర్తలు<br>జాన్‌స్మిత్ (1609): బాపిస్టులు<br>నీతికరణము: ఒక దేవుని వరము మరియు దేవుడు బలవంతము చేయుట కాదు. నీతి మంతుడు విశ్వాసములముగా జీవించును (రోమా 1:17) | వైట్‌ఫీల్డ్ (1714 - 1770)<br>సి.జి. ఫిన్నీ (1792 - 1878)<br>చార్లెస్ స్పర్జన్ (1834 - 1892)<br>ద్వయిట్ మూడీ (1837 - 1899)<br>హడ్సన్ టేలర్ (1832 - 1905)<br>జాన్ వెస్లీయొక్క ముఖ్యమైన రెండు ఉద్దేశ్యములు, శుద్ధీకరణము మరియు క్రైస్తవ పరిపూర్ణత | ఆర్.ఎ. టోర్రీ (1856-1928)<br>చార్లెస్ అలెగ్జాండర్ (1902)<br>వెల్స్‌లోని ఈవాన్ రాబర్ట్స్ (1905)<br>అసూజా స్ట్రీట్ మిషన్, పాస్టర్ బారెట్<br>విలియం సేమోర్ (1906)<br>పెంతికొస్తు ఉద్యమము కృపావరముల యొక్క పునరుద్ధరణ మరియు అద్భుతమైన శక్తి | మలాకీ 4:5-6<br>దానియేలు 12:4,9<br>ప్రకటన 10:7<br>లూకా 17:30<br>ఎఫెసీ 1:15-17<br>నిజమైన (అక్షరానుసారమైన) యేసుక్రీస్తు జీవము వచ్చింది (వస్తుంది) తిరిగి ఆయనే స్వయముగా, ఒక పరిశుద్ధాత్మ కార్యము కాదు,పూర్తి పరిశుద్ధాత్మ స్వయముగా వచ్చింది. చివరిదినములలో పరిశుద్ధాత్మ వ్యక్తి వచ్చి, మనతోయుండును, మనలో ఉండును.<br>వాక్యము యొక్క పరిపూర్ణత ఉనికిలోనికి వచ్చింది, లేక ఏడుముద్రలు తెరువబడుట చేయబడినది. అది ఈ యుగములో వాగ్దానము చేయబడింది. మనుష్యకుమారుడు తిరిగి సంఘము లోనికి వచ్చాడు, మనుషులలోబయలు పర్చబడ్డాడు. ఆయన, పెండ్లికుమారుడు, తన్నుతాను పెండ్లి కుమార్తెతో ఐక్యపర్చుకొనుచున్నాడు. |

అది ఒక పరిశుద్ధాత్మ కార్యము లేక ఒక కొలత పరిశుద్ధాత్మయొక్క ఒక భాగము, కాని పూర్తి పరిశుద్ధాత్మ కాదు, స్వయముగా.

ఇప్పుడు ముందుగా నిర్ణయించబడిన వాక్య – విత్తనము మీద సాయంకాలపు వెలుగు ప్రకాశిస్తుంది, మరియు ఆత్మసంభంధమైన ఇశ్రాయేలు, యూదులలో నుండి, దేశములు బ్రతికించడతాయి (యెహే 37:1–10).

చచ్చిన ఎముకలను గూర్చి ప్రభువు నాలుగంతల పునరుద్ధరణను ముందుకు తెచ్చును: (8).

1. మీ మీద నరములను కప్పెదను

లూథర్ = నీతీకరణము క్రియల ద్వారా కాదు, కాని విశ్వాసము ద్వారా నీతిమంతులుగా తీర్చబడుట.

2. మీ మీదికి మాంసమును కప్పెదను

0 వెస్లీ = శుద్ధీకరణము (దేవుని యొక్క సేవ కొరకు శుద్ధిచేయబడుట, సిద్ధపడుట)

3. మీ మీద చర్మమును కప్పెదను,

0 పరిశుద్ధాత్మ బాప్తిస్మము మరియు వరముల పునరుద్ధరణ,

4. మీలో ప్రవేశించుటకు జీవాత్మను ఊదుతాను, మీరు జీవిస్తారు.

ఆయనే స్వయముగా, పరిశుద్ధాత్ముడు, తిరిగి సంఘములోనికి వచ్చియున్నాడు.

మనుష్యకుమారుడు – క్రీస్తు, స్వయముగా వాక్యమే (లూకా 17:30) తన్నుతాను ప్రత్యక్ష పర్చుకొన్నాడు. (8)

లూథర్ మన్నా వర్తమానము, నీతీకరణము యొక్క ప్రత్యక్షత,

వెస్లీ వర్తమానము శుద్ధీకరణము యొక్క ప్రత్యక్షత.

పెంతికొస్తు, వరముల పునరుద్ధరణ

కాని ఇది తలరాయిని పరిచయము చేయుట, చివరిదినము, వధువు వృక్షము, అన్నిటికి భిన్నముగా యున్నది. (16)

Reference:

[1] Church Age Book, pg.366, 377-379

[2] "Ephesian Church Age", CAB pg.92

3] "Pergamean Church Abe", CAB pg. 197,206

[4] "I Will Restore" (57-03098), par. E-12

[5] "Christ is The Mystery of God Revealed" (63-0728), par.304

[6] "Sardisean Church Age", CAB pg.251

[7] "The Law Having a Shadow" (56-0621),parE-47

[8] "Restoration of the Bride Tree" (62-0422), par. 230, 415, 505, 510

[9] "Questions & Answers of the Seals" (63-0324M), pg.464

10] "Blasphemous Names" (62-1104M), par. 121-123

[11] "The Future Home" (64-0802), pg. 62-63

[12] "The Sign of the Uniting Time" (63-0818), par .91

[13] The Mighty God Unveiled Before Us" (64-0629), par.91

[14] "Laodicean Church Age", CAB pg.363

[15] "Putting on the Whole Arnour of God" (62-0607), par. E-102

[16] There is a Man Here That Can Turn on the Light" (63-1229M),par.162

Spiritual Building - Stone No. 43 (Updated 2015) from the Revealed Word of this hour, compiled by: Gerd Rodewald, Friendenstr. 69, D-75328 Schomberg, Germany, www.biblebelievers.de

There's Coming one with a message that's straight on the Bible, and quick work will circle the earth. The Seeds will go in newspapers, reading material,““until every predestinated seed of God has heard it.““(Bro. Branham in "Conduct-Order-Doctrine",pg.724).

Daniel Kattupalli
(PO) Kuntamukkala, (Via) GKonduru,
Krishna Dist, A.P., Pin-521 230. Cell: 7337055758